క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌ను కలిసిన జువ్వాడి


అడ్లూరికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నర్సింగరావు

కోరుట్ల రూరల్: రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితులైన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం జగిత్యాలలో కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సత్యం

కొండగట్టు: కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన మెడిచెల్మెల భూమాచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పరామర్శించారు. కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఏలేటి కమలాకర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సురకంటి ముత్యంరెడ్డి, గోల్కొండ రాజు, గడ్డం గంగయ్య, బొటుక శ్రీను, మహిపాల్, ప్రసాద్, దేవయ్య పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు


ప్రహరీని కూల్చివేయిస్తున్న కమిషనర్

రాయికల్: పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని జగిత్యాల రోడ్‌లో గల వివాదస్పద భూమి సర్వేనంబర్ 1059/ఈ లో గత కొన్ని రోజుల క్రితం నిర్మించిన షెడ్డు, ప్రహరీని మంగళవారం కోర్టు ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్‌మెంట్ టీం ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తుతో కూల్చివేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం, ఎస్సై అజయ్ పాల్గొన్నారు.

భూమిలో సాగు చేయనిస్తలేరు


వినతిపత్రం ఇస్తున్న వేములకుర్తి గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తి గ్రామశివారులో తమ భూమిని సాగు చేయకుండా అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని మంగళవారం గ్రామస్తులు తహసీల్దార్ ప్రసాద్‌కు విన్నవించారు. గ్రామ శివారులోని 264/2 సర్వే నంబర్‌లో ఒక్కొక్కరికి 200 గజాలు ప్రభుత్వం ఇచ్చిందని, ఈ భూమిలో వ్యవసాయం చేసుకుంటుండగా అటవీఅధికారులు అడ్డుకుంటున్నారని జాయింట్ సర్వే చేసి హద్దులు నిర్ణయిచారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెంట లింబాద్రి, పోశాని, కనక గంగరాజు, కొత్తూరి సుశీల, మగ్గిడి ఆశమ్మ, మగ్గిడి రాజు, తరి సాయమ్మ, తరి రామక్క తదితరులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న పెద్దపెల్లి ఎమ్మెల్యే



కొండగట్టు: కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని పెద్దపెల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ రమణరావు దంపతులు మంగళవారం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం శాలువతో సన్మానించి స్వామి వారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు చిరంజీవ స్వామి, రామకృష్ణ, ఏఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న గురు స్వాములు


గొర్రెపల్లిలో అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న అయ్యప్ప దీక్షాపరులు

ఘనంగా అయ్యప్ప పడిపూజ

మెట్‌పల్లి: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు గణేష్, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప విగ్రహాలకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు జరిపారు. స్వాముల భజనలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం స్వాములు భిక్ష ఏర్పాటు చేశారు.

మల్లాపూర్: మండలంలోని గొర్రెపల్లిలో పాదం భూమేష్ స్వగృహంలో మంగళవారం అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వామి వినోద్ నేతృత్వంలో వందలాది అయ్యప్ప దీక్షదారులు హాజరవగా, శరణుఘోషతో ఆ ప్రాంగణమంతా మారుమ్రోగింది. స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష స్వాములు పాల్గొన్నారు.

ఘనంగా రేణుకాఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు


చింతలపేటలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం చింతలపేటలో రేణుకాఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మంగళవారం ఉత్సవాల్లో భాగంగా భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఎల్లమ్మతల్లికి సమర్పించారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పోతరాజులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గీత కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైకుంఠద్వారం దర్శనానికి ఏర్పాట్లు


లక్ష్మీనృసింహస్వామి ఆలయ వైకుంఠద్వారం

సారంగాపూర్: ప్రముఖ పుణ్యక్షేత్రం బీర్‌పూర్ శ్రీలక్ష్మీ నృసింహస్వామి వైకుంఠద్వార దర్శనానికి అధికారులు, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినం సందర్భంగా స్వామివారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకోనున్నారు. గతేడాది వైకుంఠ ఏకాదశి భక్తులు సమకూర్చిన విరాళాలతో నిర్మించిన వైకుంఠద్వారం ప్రారంభించి, భక్తులకు దర్శనం కల్పించనున్నారు.అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పెగడపల్లి: మండలంలోని అయితిపల్లిలో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోదావరిఖనికి చెందిన జిల్లా జడ్జి శ్రీనివాస్‌రావు పాల్గొని పలువురు నిరుపేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ క్రీస్తు చూపిన బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తడగొండ సత్యరాజువర్మ, పాస్టర్ దేవదత్తం, తడగొండ సాగర్, డేవిడ్, పెద్దబాబు, జేకర్య, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

బుగ్గారం: ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తదుపరి మొదటిసారిగా బుగ్గారం మండలానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక పోచమ్మ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు,కుల పెద్దలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసితీరుతుందన్నారు. అలాగే సంక్షేమం,అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా నిలపడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో సమస్యలు తీర్చాలని వినతి

మండలంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజాసమస్యలను తీర్చడానికి ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు బుగ్గారం వీడీసీ సభ్యులు మంగళవారం వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వీడీసీ కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, కో చైర్మన్ పెద్దనవేణి రాగన్న, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన నాయకులు

ధర్మపురి: ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మొదటిసారిగా ధర్మపురికి వచ్చిన సందర్భంగా మంగళవారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. కాంగ్రెస్ మండలశాఖ అధికార ప్రతినిధి జాజాల రమేశ్, కాంగ్రెస్ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీకి వినతి


ఎమ్మెల్సీకి వినతిపత్రం ఇస్తున్న రైతులు

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లోని కొనుగోలు కేంద్రాల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని కోరుతూ అల్లీపూర్ గ్రామానికి చెందిన రైతులు మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత యాసంగి సీజన్‌లో అల్లీపూర్‌లోని ఐకేపీ, సహకార కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 5–6 కిలోలు మిల్లర్ల పేరు చెప్పి ఐకేపీ, సహకార సిబ్బంది దోచుకున్నారని, వెంటనే రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

యువతకు ఉపాధి చూపిస్తా..

- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్


మురికి కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం: యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశం చూపిస్తానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మార్నింగ్‌వాక్ చేపట్టారు. కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. డ్రైయినేజీ నీరు చెరువులోకి వెళ్లి చేపలు మృతి చెందుతున్నాయని, చెరువు పక్కనుంచి మురికి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మాట్లాడారు. అధికారులను గుండెల్లో పెట్టి చూసుకుంటానని, ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. 15 ఏళ్లు తన తండ్రి విద్యాసాగర్ రావు ప్రజలకు సేవ చేశారని, ఆయనలాగే తానూ నడుస్తానని వెల్లడించారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తన ఫ్యామిలీ విషయమై ఆయన ఛానల్‌లో తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, పార్టీ నాయకులు నోట్ పుస్తకాలు, పెన్నులు ఇచ్చి స్వాగతించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులు టీవీలు, ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సర్పంచ్ నేమూరి లత, ఎంపీడీవో ప్రభు, ఎంపీవో కృపాకర్, ఏవో దీపిక, ఇన్‌చార్జి ఎంఈవో ఆనందరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఆనంద్, ఏపీఎం శంకర్, మండల కో–ఆప్షన్ ఏలేటి చిన్నారెడ్డి, ఎంపీటీసీ తిమ్మణి రాములు, సింగిల్ విండో చైర్మన్ గోపి, వైస్ చైర్మన్ జిల్లాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మెట్‌పల్లి: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ఆయనను మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కార్మికులు కలిసి అభినందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు


ప్రభుత్వ విప్‌కు సమస్య విన్నవిస్తున్న నాయకులు

కథలాపూర్: మండలంలోని రాజారాం తండా గ్రామస్తులు, వివిధ గిరిజన తండాల నాయకులు మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మంగళవారం మర్యాదపూర్వకరంగా కలిశారు. ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టడంతో సంఘం నాయకులు సన్మానించారు. అనంతరం పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మేగ్యా నాయక్, తిరుపతినాయక్, రమేశ్‌నాయక్, సూర్య, సంతోష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆది శ్రీనివాస్‌ను కలిసిన పీఆర్టీయూ నాయకులు

జగిత్యాల: ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి జగిత్యాలకు వచ్చిన ఆది శ్రీనివాస్‌ను పీఆర్టీయూ జిల్లా సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, బోయినిపల్లి ఆనందరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పలువురి అభినందన


ఎమ్మెల్యేను కలిసిన డీఈవో

జగిత్యాల: రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సంజయ్‌కుమార్‌ను డీఈవో జగన్మోహన్‌రెడ్డి మంగళవారం కలిశారు. అలాగే అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఫ్రూట్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసీఫ్, ఫ్రూట్ వెండర్స్ అధ్యక్షుడు ఇమ్రాన్, సమీర్, అల్తాఫ్, సలీం, యుజైర్, షఫీక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్

సారంగాపూర్: జగిత్యాల ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికైన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను మంగళవారం సారంగాపూర్ తహసీల్దార్ రమేశ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ ఇటీవలే బాధ్యతలు చేపట్టారు.

సంక్షిప్త వార్తలు

నర్సరీలో నాణ్యమైన మట్టిని ఉపయోగించాలి

మల్యాల: నర్సరీల్లో నాణ్యమైన మట్టిని ఉపయోగించాలని మల్యాల ఎంపీడీవో వెంకటేశం అన్నారు. మండలంలోని మ్యాడంపల్లిలో నర్సరీని మంగళవారం ఎంపీడీవో సందర్శించి బ్యాగుల్లో నింపిన మట్టిని పరిశీలించారు. మట్టి నాణ్యంగా లేకపోవడంతో మట్టి నింపేందుకు వచ్చిన 15 మంది కూలీలు ఇంటికి తిరిగి వెళ్లారు. నాగలితో దున్ని, మట్టిని ఆరబెట్టిన తర్వాత నాణ్యమైన మట్టిని బ్యాగుల్లో నింపాలని ఎంపీడీవో ఆదేశించారు.

రిటైల్ ఫ్రూట్ వెండర్స్ ఔదార్యం

జగిత్యాలటౌన్: జగిత్యాల రిటైల్ ఫ్రూట్ వెండర్స్ అసోసియేషన్ సభ్యులు షేక్ బాబు, షేక్ నియాజ్ అనారోగ్యం బారిన పడగా, వారికి జగిత్యాల రిటైల్ ఫ్రూట్ వెండర్స్ అసోసియేషన్ అండగా నిలిచింది. మంగళవారం ఆస్పత్రి ఖర్చులకు ఇరువురి సభ్యులకు తలో పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫ్రూట్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ మాట్లాడుతూ సభ్యులందరం రోజు పది రూపాయల చొప్పున జమ చేసుకుని అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి వినియోగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సమీర్, సలీం,షఫీక్, అల్తాఫ్,ఖదీర్,ఖలీం తదితరులు పాల్గొన్నారు.

పిల్లల కోసం తొలిమెట్టు

జగిత్యాల: 5వ తరగతి లోపు విద్యనభ్యసిస్తూ విద్యలో వెనుకంజలో ఉన్న విద్యార్థులకు విద్యా ప్రేరణ కోసం తొలిమెట్టు నిర్వహిస్తున్నట్లు ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ అన్నారు. సోమవారం ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల్లో చదువు మధ్యలో మానేసిస్తున్న పిల్లల సంఖ్య తగ్గించి, హాజరు శాతం పెంచేందుకు విద్యార్థులకు కనీస అవసరాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి డిగ్రీ విద్యార్థులు శనివారం వారికి కేటాయించబడిన ప్రాథమిక పాఠశాలకు వెళ్లి విద్యాబోధన చేయాలని, పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రకాశ్, అశోక్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ధ్యానం అవసరం

జగిత్యాల: విద్యార్థులు ప్రతి రోజూ ధ్యానం చేయాలని, దీంతో ఎంతో ఉపయోగమని ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ అన్నారు. మంగళవారం కళాశాలలో రామచంద్ర మిషన్‌వారి హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానంతో ఒత్తిడి తగ్గి ప్రశాంత జీవనం సాగించేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ సభ్యులు మంచాల కృష్ణ, మురళీ, వైస్ ప్రిన్సిపల్ కరుణాకర్, రాజేశం, రాధాకృష్ణ, కృష్ణారెడ్డి, అశోక్, సందీప్, గోవర్ధన్, వేణు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై బీఎల్‌వోలకు శిక్షణ

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయాల్లో మంగళవారం ఓటరు నమోదు, సవరణలపై ఆయా గ్రామాల బీఎల్‌వోలకు అధికారులు శిక్షణ ఇచ్చారు. 18 ఏళ్లు నిండిన వారు వచ్చేనెల 1 వరకు నూతన ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమాల్లో సారంగాపూర్, బీర్‌పూర్ తహసీల్దార్లు రమేశ్, నరేశ్, ఆర్‌ఐలు భాస్కర్‌రావు, కృష్ణ, శ్రీనివాస్ ఉన్నారు.

కొర్వి కృష్ణస్వామి సేవలు చిరస్మరణీయం

మల్యాల: ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక సమరయోధులు, ప్రముఖ రచయిత, జర్నలిస్టు, హైదరాబాద్ మొదటి మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 56వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.మల్యాలలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొరివి కృష్ణస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు.కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు దొంతరవేణి శేఖర్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొజ్జ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి గడుగు రవీందర్, వొలపు గంగాధర్, ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ పిట్టల శ్రీనివాస్, నీలం రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు

మల్లాపూర్: గోదావరి నది, పెద్దవాగు తీరప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వీర్‌సింగ్ హెచ్చరించారు. మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గోదావరినది, పెద్దవాగుల నుంచి కొందరు అక్రమార్కులు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది దాడులు నిర్వహించి చిట్టాపూర్ శివారులో మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐ రాజేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో తనిఖీ

కథలాపూర్: మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సూరమ్మ ప్రాజెక్టు కాలువ పనుల్లో భూములు కోల్పోయే వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భూషణరావుపేటలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను పరిశీలించారు. ఈ పెట్రోల్ బంక్‌ను కమర్షియల్ బంక్‌గా మార్చుతున్న నేపథ్యంలో రికార్డులను పరిశీలించారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట లోక బాపురెడ్డి, తహసీల్దార్ ముంతాజిబొద్దీన్ ఉన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

సారంగాపూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలపై మంగళవారం బీర్‌పూర్ మండలంలోని తుంగూర్, కందెనకుంట, నర్సింహులపల్లె గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. వికసిత్ సంకల్ప్ యాత్రలో భాగంగా కేంద్రం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, గ్రామాల్లో వాటి అమలు తీరుపై ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలతో పాటు, ఆయుష్మాన్ భారత్ తదితర కార్యక్రమాలపై వివరించారు. ఈ సందర్భంగా వికసిత్ సంకల్ప్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో వైద్యసిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన డీటీకి సన్మానం

పెగడపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో నాలుగేళ్లుగా డిప్యూటీ తహసీల్దార్‌గా శ్రీనివాస్ అందించిన సేవలు మరువలేనివని తహసీల్దార్ ఎంఏ ఫరూక్, సిబ్బంది అన్నారు. ధర్మపురి రెవెన్యూ కార్యాలయంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా బదిలీలు సహజమేనని అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ప్రజల్లో ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డీటీ విష్ణువర్ధన్, ఆర్‌ఐలు శ్రీనివాస్, అనిల్, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, సర్వేయర్ తిరుపతి, రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కాలుష్యంపై అధికారుల విచారణ

రాయికల్: పట్టణంలోని ఓ రైస్‌మిల్లులో దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఇటీవల ఫిర్యాదు చేయగా, మంగళవారం జిల్లా కాలుష్య నియంత్రణ అధికారులు భిక్షపతి, వీరేశ్ రైస్‌మిల్లు వద్ద విచారణ చేపట్టారు. కాలనీవాసుల వివరాలు అడిగి తెలుసుకుని నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.

పాఠశాలలో ఫ్యాన్లు చోరీ

కథలాపూర్: మండలంలోని బొమ్మెన జెడ్పీ హైస్కూల్‌లో మూడు సీలింగ్ ఫ్యాన్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో స్కూల్ ఆవరణలో ఆకతాయిలు రాత్రివేళ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఫ్యాన్ల దొంగతనంపై హెచ్ఎం మధుకర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అమ్మక్కపేటలో ఉచిత వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం: మండలంలోని అమ్మక్కపేటలో ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 168 మందికి బీపీ, డయాబెటిక్ పరీక్షలను నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి, కార్యదర్శి రాజశేఖర్‌యాదవ్, ఏఎన్ఎం రాజమణి, ఆశ వర్కర్లు వనిత, రేణుక, లయన్స్ క్లబ్ సభ్యుడు గడ్డం శేఖర్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

రాయికల్: మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన ఇందూరి రాజిరెడ్డికి చెందిన గేదె మంగళవారం మృతి చెందింది. ఉదయం గేదెను మేత మేపడానికి మందలోకి పంపించగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతిచెందింది. గేదె విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

సమాచారం..

22న జాబ్ మేళా

జగిత్యాలటౌన్: హైదరాబాద్‌కు చెందిన శ్రీవిజయ బయో ఫర్టిలైజర్స్, కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్ నందు సేల్స్ రిప్రజెంటేటివ్స్ ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి బింగి సత్యమ్మ మంగళవారం తెలిపారు. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉన్న ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ అర్హతలు కలిగిన జగిత్యాల జిల్లాకు చెందిన యువతీయువకులు ఈ ఉద్యోగాలకు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువతీయువకులు ఈనెల 22 న జగిత్యాల కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9618832619 నంబరులో సంప్రదించాల్సిందిగా కోరారు.

దరఖాస్తులు ఆహ్వానం

ధర్మపురి: ధర్మపురి ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ఖాళీగా ఉన్న పక్కా స్టాళ్లు, ఓపెన్ స్పేస్‌ను నామినేషన్ పద్ధతిలో కేటాయించుటకు ఆసక్తి గల వ్యాపారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కరీంనగర్ రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 22న ఉదయం 10 గంటలకు ధర్మపురి బస్‌స్టేషన్‌లో హాజరు కావాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేశ్ పటేల్

మల్లాపూర్: కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గజ్జి రమేశ్ పటేల్‌ని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ముత్యంపేటలో సోమవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డికి, సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకేట అన్వేష్‌రెడ్డి, సుజిత్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా జనీల్

కోరుట్ల రూరల్: కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా ఎం.డీ జనీల్, సర్వరాజ్‌పూర్ గ్రామ అధ్యక్షుడిగా తోట నర్సయ్య నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు వారికి నియామక పత్రాలు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, నాయకులు కొంతం రాజం, కల్లూర్ లక్ష్మణ్, మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.